**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీమతి టి. రజని**

**క్రిమినల్ అప్పీలు సంఖ్య: 11/2018**

**ఉత్తర్వు:**

II స్పెషల్ మేజిస్ట్రేట్, హైదరాబాద్ వారు సి.సి.సంఖ్య. 467/2017లో తేది. 23-10-2017 నాడు, కేసును కొట్టివేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973లోని విభాగము 378 ప్రకారము ఈ క్రిమినల్ అప్పీలు దాఖలు చేయబడినది.

2. అప్పీలుదారుని తరపున న్యాయవాది మరియు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారి వాదనలను వింటిమి.

3. అప్పీలుదారుని తరపున న్యాయవాది, ఫిర్యాదును ప్రాసెస్ ఫీ కట్టలేదనే కారణంతో, క్రింది కోర్టువారు కొట్టివేసినదని విన్నవించెను.అతను ఈ విధముగా పేర్కొనెను, ప్రాసెస్ ఫీ కట్టుటకు తగిన సమయమును ఇవ్వలేదనియు, అప్పీలుదారు ఈ కేసును విచారణ విషయములో, చాలా శ్రద్ధ కలిగియున్నాడనియు తెలిపెను.

4. కోర్టువారు, ఏ కేసు అయినను దాని యోగ్యతను బట్టి తీర్మానించుట వలన, ఆ కేసు ఉపయోగకరముగ నుండునని అభిప్రాయపడిరి.కేసును ఆదిలోనే ప్రాసెస్ ఫీ కట్టలేదని కొట్టివేసిరని తెలియుచున్నది. కాబట్టి,అప్పీలుదారునికి ఒక అవకాశమిచ్చి, విచారించడానికి, కేసులోని యోగ్యతను గురించి ఆ కేసును తీర్మానించవలెనని అభిప్రాయపడిరి.

5. అందువలన క్రిమినల్ అప్పీలు ఆమోదించబడినది. II స్పెషల్ మేజిస్ట్రేట్, హైదరాబాదు వారు సి .సి.సంఖ్య.467/2017లో తేది.23-10-2017 నాటి ఉతర్వులను కొట్టివేయడమైనది. మరియు కేసును ట్రయల్ కోర్టువారికి త్రిప్పిపంపడమైనది.అయినను, ఈ కేసు ఫైల్ క్రింది కోర్టువారికి

చేరిన తర్వాత, క్రింది కోర్టువారు ఇచ్చిన తేది లోపల అప్పీలుదారుడు ప్రొసెస్ ఫీ కట్టివారి ఆజ్ఞను అమలు పర్చవలెననియు, అట్లు చేయుటలో విఫలమైతే వివాదాస్పద ఉత్తర్వులు నిర్ధారించబడుననియు అప్పీలుదారుని ఆదేశించిరి.

ఆ కారణముచే ఇతర అప్లికేషన్లు ఏమైనా ఉంటే అవి కూడా కొట్టివేయబడతాయి..

**టి. రజని, న్యాయమూర్తి**

జనవరి 18, 2018.